**పత్రికాప్రకటన** **కాకినాడ, ఫిబ్రవరి 2, 2020.**

చేతి వృత్తుల ద్వారా తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించుటకు ఎగ్జిబిషన్లు, క్రాఫ్ట్ బజార్లు , మేళాలు వేదికలని , వీటిని ప్రజలందరూ కొనుగోలు చేసి చేతివృత్తుల వారిని ప్రోత్సహించాలని జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి తెలిపారు.

ఆదివారం నాడు కాకినాడ సరస్వతి గాన సభ సూర్యకళామందిరంలో శిల్పారామం హ్యాండీ క్రాఫ్ట్ ఎగ్జిబిషన్ -2020ను కలక్టరు జ్యోతి ప్రజ్వలన గావించి, ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలక్టరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ శిల్పారామం హస్తకళలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహకారమిచ్చి వారిని ప్రోత్సహించుచున్నాయని తెలిపారు. మన రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల చేతివృత్తుల వారు ఈ ప్రదర్శనలో పాల్గొని వారు ఉత్పత్తి చేసిన వస్తువులు విక్రయిస్తున్నారని కలక్టరు తెలిపారు. కాకినాడలో ఈ ప్రదర్శన ఈ నెల 2వ తేదీ నుండి 11వ తేదీ వరకు ఉదయం 11 గంటల నుండి రాత్రి 9 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ ప్రదర్శనలో కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, రోజ్ వుడ్ ఐటమ్స్, ఉప్పాడ, చందేరీ జరీ చీరలు, లెదర్ చెప్పల్స్, లేస్, ఇత్తడి మరియు రాగి, ఆర్టిస్టిక్ మెటల్, వరంగల్ దర్రీస్, ఏలూరు కార్పెట్స్,ఎంబ్రాయిడరీ బెడ్ షీట్స్, కళంకారీ ప్రింటెడ్ శారీస్, హైదరాబాద్ పెరల్స్ జ్యుయలరీ , జూట్ బ్యాగ్ లు, మదనపల్లి, ఎర్రకోట పాటరీ ఐటమ్స్, శ్రీకాళహస్తి కలంకారీ పెయింటింగ్స్ , రెడీమేడ్స్ , పూజా సామాగ్రి తదితర వస్తువులు విక్రయిస్తారని, జిల్లా ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలక్టర్ మురళీధర్ రెడ్డి కోరారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాయింట్ కలక్టర్ జి.లక్ష్మిశ మాట్లాడుతూ దళారీ వ్యవస్థను అరికట్టి , చేతి వృత్తుల వారికి గిట్టుబాటు ధర కల్పించుటకు శిల్పారామం వారు ఈ ప్రదర్శనలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కనుమరుగవుతున్న చేతి కళలను శిల్పారామంలో ప్రదర్శించి వాటికి తగు ఆదరణ కల్పించుటకు రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు చేపట్టిందన్నారు. మన ప్రాచీన సంప్రదాయాలు, కళలు, సంస్కృతులు వచ్చే తరాల వారికి అందజేయుట దీని ముఖ్యోద్దేశ్యమని జాయింట్ కలక్టరు లక్ష్మిశ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ శిల్పారామం ముఖ్యకార్యనిర్వాహణాధికారి బి.జయరాజు మాట్లాడుతూ రాష్ట్రంలోని 13 జిల్లాల్లో శిల్పారామాలు నెలకొల్పి అంతరించిపోతున్న మన ప్రాచీన కళలను వెలుగులోకి తీసుకురావడం జరుగుతోందని తెలిపారు. చేతివృత్తి కళాకారుల కళలను ప్రోత్సహించి తద్వారా వారికి జీవనోపాధి కల్పించడం జరుగుతుందన్నారు. మన రాష్ట్రంలో విశాఖపట్నం, తిరుపతి, కడప, పులివెందుల, అనంతపురం, పుట్టపర్తి, విజయనగరం, కాకినాడలలో 8 ప్రాంతాల్లో నెలకొల్పడం జరిగిందన్నారు. ఆకర్షనీయంగా, ఆహ్లాదకరంగా శిల్పారామాలను తీర్చిదిద్దుటకు పర్యాటకులను ఆకర్షించుటకు సాంస్కృతిక నిలయాలుగా చేయుటకు తగు చర్యలు చేపట్టడం జరుగుచున్నవని ఆయన తెలిపారు. హ్యాండీక్రాఫ్ట్ ఎగ్జిబిషన్ ను భారత ప్రభుత్వ జౌళిశాఖ మంజూరు చేసిందని , సుమారు 50 మంది హస్తకళాకారులు ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, రాజస్థాన్, వెస్ట్ బెంగాల్ , తదితర ప్రాంతాల నుండి చేతివృత్తుల కళాకారులు పాల్గొంటారని ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ శిల్పారామం పరిపాలనాధికారి జే.రాజేష్, హస్తకళల కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )